# త్రిభుజాలు

భూమిని కొలవడమే (జ్యామితి) రేఖాగణితము. రేఖాగణితంలో మనకు సంబంధమున్న వివిధ రకాల ఆకారాలు పటాలను, జ్యామితీయ పటాలు అంటారు. రేఖాగణితము విశ్వము, నిర్మాణ రంగం, అమరికలు మరియు ఇంజనీరింగ్‌లో ఎక్కువ ఉపయోగపడును.

రేఖాఖండములచే ఏర్పడు సరళ సంవృత పటమే బహుభుజి.

ఉదాహరణ:



మూడు రేఖాఖండాలచే ఏర్పడు సరళ సంవృత పటము త్రిభుజము.

**త్రిభుజమునుసూచించుటకుగుర్తు** △

మన పరిసరాలలో ఒకే ఆకారము కలిగి ఒకే పరిమాణము లేదా వేరు వేరు పరిమాణములు గల అనేక వస్తువులను చూస్తూ ఉంటాము.

ఉదాహరణకు ఒక చెట్టు ఆకులను గమనిస్తే అవి అన్నీ ఒకే ఆకారాన్ని కలిగి ఉండి, ఒకే పరిమాణము లేదా వేరు వేరు పరిమాణాలను కలిగి ఉంటాయి.

ఒకే ఫిల్మ్ నుండి తయారు చేసిన ఒక వస్తువు ఫోటోగ్రాఫ్‌ను గమనిస్తే అవి ఒకే ఆకారమును కలిగి ఉంటాయి. కానీ వివిధ రకాల పరిమాణాలలో ఉంటాయి.

ఒక భవనము నమూనా మరియు అసలు భవనములు ఒకే ఆకారంలో ఉండును. కానీ పరిమాణము వేరుగా ఉండును.